శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా సోమవారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్ , డీటీ అశోక్ వర్ధన్, టిడిపి, బిజెపి, వైయస్సార్ కాంగ్రెస్, బిఎస్పీ పార్టీల ప్రతినిధులు రసూల్, శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

## పలు సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 30,ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని పలు సమస్యల గురించి జిల్లా నాయకు లు నూనె మల్లికార్జున యాదవ్, కృష్ణారెడ్డి ఇతర నాయకుల తో జిల్లా ప్రధాన కార్యదర్శి,నెల్లూరు సిటీ పర్యవేక్షకులు కిషోర్ గునుకు ల లు సోమవారం కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కర వేదిక లో కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవ డివిజన్లోని కాలవలు లేకపోవడాన్ని ,51వ డివిజన్లో డస్ట్ బిన్ లేక సరిగ్గా క్లీనింగ్ చేయక అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశీలించాలని అదేవిధంగా 49వ డివిజన్ మెట్ల రేపు సాయిబాబా మందిరం నందు కాలువ కోసం డ్రైనేజీ వ్యవస్థ కోసం తవ్విన రోడ్లను వైసీపీ నిర్లక్ష్యం వల్ల అలాగే వదిలిపోవడం వల్ల కింద పంది కుక్కలు లోడి రోడ్డు పడిపోయేటట్టు మన విషయాన్ని కమీషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. హరనాథ పురంలో ఆర్ అండ్ బిల్డింగ్ బార్డర్ దాటి ఉన్న ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరామన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు సమన్వయంతో నెల్లూరు కార్పొరేషన్ సర్వాంగ సుందరంగా తయారవుతుంది అన్నారు. ఎక్కడ కూడా ఆలస్యం అనేది లేకుండా అభివృద్ధి పదంలో పట్టణం సాగుతుంది పేర్కొన్నారు. వారి దృష్టికి రాని కొన్ని అంశాలను వారి దృష్టికి తీసుకొచ్చేందుకు ఇక్కడికి వచ్చాం అని తెలిపారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డే లో 52 ఫిర్యాదులు



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించినప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితుల నుండి 52 ఫిర్యాదులు పోలీస్ అధికారు లు అందుకున్నారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత ఆదేశాల మేరకు డిటిసి డిఎస్పి గిరిధర్ రావు పాల్గొని బాధ్యతలు నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఇష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారని గుర్తు చేశారు. ఫిర్యాదులు ఎక్కువగా మహిళల పట్ల వేధింపులు, అసభ్యకర ప్రవర్తన గురించి ఎక్కువగా ఉన్నాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని డీఎస్పీ తెలిపారు.

## ఎస్సీ కులగణన సర్వేలో అవకతవకలు

### మాదిగలకు అన్యాయం- ఎమ్మార్పీఎస్ నేతలు



**వలేటివారిపాలెం డిశంబరు 30, ప్రభాతవార** ప్రభుత్వ ఆధ్వర ్యంలో జరుగుతున్న ఎస్సీ కులగణనలో పలు అవకతవకలు చోటుచేసుకుంటున్నాయనిమాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐజాక్, ఎమ్మారీ ్పఎస్ నేతలు గురిజాల బెంజమన్,ఎండ్లూరి పుల్లయ్య తదితరులు ఆరోపిస్తున్నారు. ప్రభుత ్వం తాజాగా నిర్వహిస్తున్న కులగణనను కేవలం మూడు రోజుల్లో పూర్తిచేయాలనడం,గణన ప్రక్రియలో మాదిగల సమాచారం నమోదుకు తగిన ఆప్షన్ ఇవ్వకపోవడం దారుణమన్నారు.ఇందులో కుట్రదాగి ఉందన్న అనుమానాలను పలువురు వ్యక్తపరిచారు.గత రెండు రోజులుగా ఎస్సీ వర్గీకరణ నేపద్యంలో గ్రామాల్లో ఎస్సీ కులాల కులగణన జరుగుతుంది. సచివాలయాల సిబ్బందిద్వారా ఎస్సీ కులా లను నమోదు చేస్తున్నారు.అయితే సర్వే నమోదు ప్రక్రియకు సంబంధించిన ఆప్షన్స్ లో హిందూ మాదిగ అనే పదం లేనందున మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.సచివాలయ సిబ్బంది తమ సర్వేలో అనేక మంది మాదిగలను మాదిగలుగా నమోదు చేయడం లేదని వాపోతున్నారు. సోమవారం పోకూరు సచివాలయంలో తెదేపా మండలపార్టీ కార్యదర్శి గురిజాల బెంజమన్ ఎమ్మార్పీఎస్ నేతలు ఎండ్లూరి పుల్ల య్య, సుదర్శన్ తదితరులు కులగణన తప్పిదాల జాబితాను ప్రదరి ్శంచారు.పైగా కేవలం 3రోజులులో కులగణన పూర్తిచేయాలనడం ఏ మేరకు సబబు అని వారు ప్రశ్నిస్తున్నారు. కావున కులగణనలో మాదిగలను పక్కాగా నమోదుచేయాలని కోరుతున్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.ఇందుకోసం కులగణన గడువును పెంచాలని ఐజాక్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.

## వాసవిక్లబ్ సేవలు ప్రశంసనీయము-హెచ్‌ఎం




## నలదలపూరులో నోటుపుస్తకాల పంపిణీ

**వలేటివారిపాలెం డిశంబరు 30, ప్రభాతవార** కందుకూరు వాసవి క్లబ్ సంస్థ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని నలదలపూరు హైస్కూలు హెచ్‌ఎం బి.మాధవరావు అన్నారు.సోమవారం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్ధులకు పేదవిద్యార్ధులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నోటుపుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్‌జోనల్ చైర్మన్‌తోపాటు స్దానిక హెచ్‌ఎం మాధవరావులు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.తొలుత పాఠశాల విద్యార్ధులకు అమరజీవి పొట్టి శ్రీరామలు జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. విజేతలకు వెండినాణేలును బహుమతిగా అందచేశారు.ఈ సందర ్భంగా మాదవరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ ఏళ్లతరబడి పలు పాఠశాలల్లో విద్యాభివృద్దిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం అనేకమంది విద్యార్ధులకు పలు ప్రోత్సాహకాలు అందచేయడాన్ని ఆయన గుర్తుచేశారు.ఇందుకు క్లబ్ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాసులును అభినందించారు.రవ్వా శ్రీనివాసులు తన ప్రసంగంలో విద్యార్ధుల ఉజ్వల భవిష్యత్‌ను ఆకాంక్షించారు.క్రమశిక్షణతోకూడిన సేవాభావం కలిగిఉండాలని విద్యార్ధులకు సూచించారు.ఈ

## కండలేరులో 57.228 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), డిసెంబరు30, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయానికి 57.228 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1210 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 595 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 715 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కార్తీక్

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 227 అర్జీలు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** ప్రజాసమస్యల పరిష్కార వేదిక అర్జీలపై సత్వరమే స్పందించి ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసితో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**నెల్లూరు నగరంలోని 1, 12వ డివిజన్‌లో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి..** నెల్లూరు నగరంలోని 1, 12వ డివిజన్‌లలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ సంఘంనేత లక్ష్మణ్ ఆధ్వర్యంలో జేసీకి వినతిపత్రం అందించారు. గిరిజనులు నూతన ఇళ్లకు, ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలంటే ఆయా సచివాలయాల్లో తిరస్కరిస్తున్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని జేసీని కోరారు. వెంటనే స్పందించిన జేసీ ఆయా సచివాలయాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని వినతి..** నెల్లూరు రూరల్ మండలం కొండ్లపూడి పంచాయతీలో నిరుపేదలకు 600మందికి ఇంటి నివేశస్థలం పట్టాలు ఇవ్వగా, చాలామంది ఇళ్లు నిర్మించుకొని వున్నారని, వీరికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు జేసీని వినతిపత్రం అందించారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 227 అర్జీలు..** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 227 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 116, మున్సిపల్‌శాఖకు సంబంధించి 25, సర్వేకు 22, పంచాయతీ రాజ్‌శాఖకు 15, పోలీస్ శాఖకు సంబంధించి 10 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డెరెక్టర్ నాగరాజా కుమారి, జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిటిసి చందర్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డెరెక్టర్ శ్రీనివాసులు, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డెరెక్టర్ వేణుగోపాల్, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, డిఇఓ బాలాజీ రావు, డిడి సోషల్ వెల్ఫేర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## "బుగ్గన" వ్యాఖ్యలపై మండిపడ్డ సోమిరెడ్డి



**పొదలకూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త** వైసిపి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇటీవల హైదరాబాదులో టిడిపి విజన్ పై చంద్రబాబు సర్కార్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని బుగ్గన వ్యాఖ్యల పై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బగ్గుమన్నారు. మండలంలోని వామిటిపర్తి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి ఆర్థిక సంక్షోభంలో ముంచేసిన ఆనాటి ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రి బుగ్గన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. 10 సూత్రాలు, 12 మార్గాలు, 2047 విజన్ అవసరం లేదంటున్న బుగ్గనకు అసలు ఏమైందో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఆయన చాలా అనాలోచితంగా మాట్లాడుతాడని ఊహించలేదన్నారు. రాష్ట్రంతో పాటు భావితరాల భవిష్యత్తు గురించి బుగ్గన నిర్లక్ష్యంగా మాట్లాడటం దురదృష్టకరం ఒక్క చంద్రబాబు నాయుడే కాదు...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశానికి విజన్ 2047 అవసరం అంటున్నారు. చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా చేపట్టిన విజన్ 2020 ఎలాంటి ఫలితాలు ఇస్తుందో అందరం చూశామన్నారు. అప్పట్లో సీఎంలు వ్యవహరించిన నాయకులు ఐదేళ్ల ప్రయోజనాలకే పరిమితమైవుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు సాకారమయ్యేవా అని ప్రశ్నించారు. బ్రిటీష్ పాలకులు అప్పట్లోనే భవిష్యత్తును ఆలోచించి నెల్లూరు జిల్లాలో సంగం బ్యారేజీ, నెల్లూరు వారధి నిర్మించారు. వైసీపీ నేతల ఆలోచనల కంటే బ్రిటీష్ వారి ముందు చూపే భేష్ అన్నారు. అభివృద్ధి విషయంలో చంద్రబాబు నాయుడేమో ఐదేళ్లకు పరిమితం అవుతారన్నారు. మీరేమో 30 ఏళ్లకు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాలని అన్నారు. వైసీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు 200 ఏళ్లకు సరిపడా సంపాదించుకున్నారన్నారు. ప్రజల అభివృద్ధి మాత్రం ఐదేళ్లే అంట జగనన్నవాళ్ల నాయన సీఎంగా ఉన్నప్పుడే బెంగళూరు యల్లహంకలో 29 ఎకరాల్లో 1.10 లక్షల చదరపు అడుగుల ప్యాలెస్ కట్టాడు. ఆ భూమి విలువ ఎకరా రూ.100 కోట్లు బెంగళూరుతో పాటు హైదరాబాద్, తాడేపల్లి, పులివెందల, కడపలో ప్యాలెస్ లన్నీ ఐదేళ్లే ఉంచుకుని ఆ తర్వాత ప్రజలకు అప్పజెప్పారా మీరేమో మీ పిల్లలు, మీ మనవళ్లు, మీ ముది మనవళ్ల కోసం వందల కోట్లు అక్రమంగా పోగేసుకోవాలన్నారు. సామాన్య ప్రజలకేమో ఐదేళ్లు చాలా ఐదేళ్ల పాలనలో మట్టి, ఇసుక, గ్రావెల్, మట్టి, క్వార్ట్జ్‌తో పాటు గనులు, భూములు దేనినీ కూడా వదలకుండా దోచుకున్నారు. వైసీపీ నేతల్లా ఐదేళ్లలో 50 ఏళ్లకు సరిపడా సంపాదించుకోవడం మా నాయకుడి నైజం కాదన్నారు. రాష్ట్రంలోని భవిష్యత్ తరాల కోసం ఒక విజన్ తో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు పాపం వైసీపీదే

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం
- వైసీపీ హయాంలోనే విద్యుత్ ఛార్జీలు పెంపు
- చంద్రబాబు ఆరు నెలల పాలన భేష్
- రాళ్లపాడు ప్రాజెక్టుపై బుర్రా ఆరోపణ ఆక్షేపనీయం
- ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఆనంద్‌కు అభినందనలు




**కందుకూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరు నెలల పాలన భేష్ అని కందుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం అన్నారు. సోమవారం శివరాం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఇబ్బంది పడటానికి గల కారణం వైసీపీ ప్రభుత్వమేనని గత ఐదు సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజు కూడా రాళ్లపాడు ప్రాజెక్టు గేట్లకు గ్రీసు పూసిన పాపాన పోలేదని శివరాం ఆరోపించారు. రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రాజెక్టు నిర్వహణ కోస 20 శాతం నిధులు కేటాయించేలా ఎమ్మెల్యే నాగేశ్వరరావు చొరువ తీసుకోవాలన్నారు. విద్యుత్ ఛార్జీలు పెరగడానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కారణం కాదా అని బుర్రాను శివరాం ప్రశ్నించారు. రాళ్లపాడు ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు రైతులకు సాగు, తాగునీరు అందించాలని మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కలెక్టర్ ఆనంద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. రామాయపట్నం ప్రాంతంలో ఏర్పాటు చేయబోతున్న బీపీసీఎల్ కంపెనీ, పోర్టు, ఇతర కంపెనీల ద్వారా కందుకూరు నియోజకవర్గంలో ఉండే నిరుద్యోగ యువతకు సింహభాగం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దానికి సంబంధించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బాధ్యత తీసుకోవాలని శివరాం కోరారు. మీడియా సమావేశంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, కందుకూరు మండలం మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, మోపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల వెంకటేశ్వర్లు, రావూరి రామకోటయ్య, ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దార్ల మల్లిఖార్జున, షేక్ బాజీ, మర్రిబోయిన వెంకయ్య, వెలిచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నాం : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 30,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ సూర్య తేజ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861 2356777,08612316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.కమాండ్ కంట్రోల్ విభాగంలో జరుగుతున్న సి.సి కెమెరాల పర్యవేక్షణను కమిషనర్ పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేయడాన్ని గమనించిన కమిషనర్ వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. విభాగాల వారీగా అప్కాస్-2, ఇంజనీరింగ్-9,హౌసింగ్-30, పబ్లిక్ హెల్త్-1,టౌన్ ప్లానింగ్-4, మొత్తం 46 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.సి.పి పద్మజ, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సంవత్సరానికి గంగా స్వీట్స్ హంగామా



**బుచ్చి డిసెంబర్ 30 ప్రభాతవార్త** నూతన సంవత్సరానికి పురస్కరించుకోని గత 30సంవత్సరాల నుండి బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వున్న గంగా స్వీట్స్ ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నారు.ప్రోప్రయిటర్ రామూర్తి మాట్లాడుతు ఒక్క కేజి స్వీట్‌కి అరకేజి స్వీట్ ఇస్తు ప్రజల మనన్నలు పొందుతున్నామని చెప్పారు.ఈ సంవత్సరం కూడా అదే ఆపర్లు పెట్టడం జరిగిందని చెప్పారు. నేతి స్వీట్సు, పాలకోవాకేక్స్, కూల్ కేక్స్ తమ ప్రత్యేకత అని ఆయన తెలిపారు.







## రాళ్లపాడు దాడి బాధితులను పరామర్శించిన యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు





**కందుకూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త** ఆదివారం రాత్రి లింగసముద్రం మండలం రాళ్లపాడు గ్రామంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య స్థల వివాదం జరిగిన దాడిలో గాయపడిన వారిని యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు సోమవారం ఏరియా వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. దాడిలో గాయపడి కందుకూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి దాడి వివరాలు తెలుసుకుని మీరు ధైర్యంగా ఉండాలని మీకు న్యాయం జరిగే వరకు యాదవ జేఏసీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. అలాగే స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి యాదవులపై దాడి చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలాగా చేయాలని భవిష్యత్తులో కూడా ఆ గ్రామంలో యాదవులపై దాడులు జరగకుండా భరోసా ఇవ్వాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో యాదవ జేఏసీ తరుపున వాళ్లకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, కందుకూరు యాదవ నాయకులు అమ్మనబోయిన మాధవ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

### చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి డిసెంబర్ 30 ప్రభాతవార్త** ప్రజలు ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కట్టుబడిపాళెంలో తెలుగుదేశం నాయకులు ప్రసాద్, స్థానిక 1 వవార్డు కౌన్సిలర్ నాగరాజు ఆద్వర్యంలో వాసన్ ఐ కేర్ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు ఇటువంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈవైద్యశిబిరంలో సుమారు వంద మందికి కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, దుగ్గిశెట్టి హరినాద్, డాక్టర్ సురేష్, టెక్నిషయన్లు పవన్,ఈశ్వర్,వాసన్ ఐ కేర్ పిఆర్‌ఓ కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం వసూళ్ళు మీద రివ్యూ సమావేశం



**సంగం డిసెంబర్ 30 ప్రభా తవార్త** సంగం ట్రాన్స్‌కో కార్యా లయంలో బుచ్చిరెడ్డిపాళెం సబ్‌డి విజన్ ఏడి సిహెచ్ సతీష్ ,సంగం ఏఇ మన్మదరావుతో కలి సి నూరు శాతం వసూళ్ళుపై సమీక్షా సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన నూరు శాతం వసూళ్ళు మీద,ఎస్‌సి, ఎంటి కాలనీలో ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులకి ఉచిత పథకం రిజిష్టేషన్ కార్యక్రమం పై సమీక్షించారు. సుమారు 1000 మంది సోలార్ పథకం కొరకు రిజిష్టర్ చేసుకున్నట్లుగా తెలియజేశారు.ఎస్‌సి,ఎస్‌టికి చెందిన ప్రతి వినియోగదారుడిని ఈ పథకానికి రిజిష్టర్ చేస్తామని తెలియజేశారు. సబ్సిడితో బిసి,ఓసి కన్స్యూమర్స్ ఏర్పాటు చేశామని అవి సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లుగా తెలియజేశారు.

## విశ్వాసానికి పాత్రులు ముస్లింలు

### గంధమహోత్సవంలో ఎమ్మెల్యే



**కావలి, డిసెబర్30 ప్రభాతవార్త** విశ్వాసానికి పాత్రులు ముస్లింలని, తాను ఎమ్మెల్యేగా గెలవడానికి ముస్లింలు చేసిన కృషి మరువలేనిదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలిరూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో నాగూర్ మీరాస్వాములవారి గంధమహోత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఆయన పాల్గొన్నారు. ఆనెమడుగు గ్రామానికి విచ్చేసిన ఆయనకు దర్గా కమిటి సభ్యులు, గ్రామప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడారు. ముస్లింసోదరులు నిర్వహిస్తున్న ఈ పండుగలో అన్ని వర్గాల వారు పాల్గొని మీరాస్వాములవారిని దర్శించి, ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. తనరాజకీయ జీవితానికి నాందిపలికింది ముస్లింలని తెలిపారు. గత సంవత్సరం ఇదే సమయంలో ఈ దర్గాకు వచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించవలసిందిగా కోరడం జరిగిందన్నారు. మీఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారన్నారు. మీ గ్రామాన్ని, నియోజకవర్గాన్ని కాపాడుకోవడానికి సిద్దంగా ఉన్నానన్నారు. మనజన్మ సార్ధకమయ్యేలా, నలుగురు మెచ్చే విధంగా ఉండాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని తెలిపారు. పరిశ్రమల రాకకారణంగా భూములు కోల్పోవలసివస్తే గ్రామంలోని ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా మీ ముందు నేను నిలబడతానని, సరైన పరిహారం లభించేవరకు పోరాడతానన్నారు. ఉద్యోగాలు లభించేలా చూస్తానన్నారు. ఈ గ్రామంలోని ప్రతికాలనీలో సిసిరోడ్లు సంవత్సరంలోపు నిర్మిసామన్నారు.ఎమ్మెల్యే దగుమాటి వెంట టిడిపి పట్టణ కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపినేతలు బుర్లాశ్రీధర్‌రెడ్డి, తిరివీధిప్రసాదరావు, తదితరనేతలు పాల్గొన్నారు.

## నృత్యకళానిలయం

### చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్30 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్యకళానిలయం చిన్నారులు కూచిపూడి గ్రామంలో నిర్వహించిన మహాబృందం నాట్యంలో పాల్గొని నృత్యప్రదర్శన ఇవ్వడం కావలికే గర్వకారణమని అభినందించారు. సోమవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో చిన్నారులను ఆయన అభినందించారు. పేదలచెంతకు ఈ నాట్యాన్ని చేరుస్తున్న సంయుక్త నృత్యకళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖితను ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేకంగా అభినందించారు. కూచిపూడి మహాబృందంలో పాల్గొని నృత్యప్రదర్శనచేసిన నాట్య గురువు లిఖిత, ఆమె శిష్యులు 11 మందికి ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందచేశారు. షేక్.హసీనా, సిహెచ్ మోక్షశ్రీ, సాయినిహారిక, బి.యషశ్రీ, విద్య, సయ్యద్,హర్షియ,వి.లక్ష్మిపల్లవి, ఇ.రిషిత, ఇ.రక్షిత,ఇ,కృష్ణ ప్రియ, మనస్వి,జి.ఇందుప్రియ,రిత్వికలను ఎమ్మెల్యే పేరుపేరునా పలకరించి అభినందించారు.

## ప్రభుత్వ స్థలం ఆక్రమించారంటూ

### జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు

**నెల్లూరు అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:** కలువాయి మండలం కుల్లూరు గ్రా మంలోని ప్రభుత్వ స్థలమును ఆక్రమించారంటూ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. కుల్లూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానం పడమట దిక్కున ఉండే ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 733లో 1.5 ఎకరుముల దారిస్థలమును అదే గ్రామానికి చెందిన వ్యక్తులు ఆక్రమించారంటూ గుంజు రవిఫిర్యాదులో పేర్కొన్నారు.అదేవిధంగా కుల్లూరు చెంచులక్ష్మి ఎస్టీ కాలనీలోని పలు కుటుంబాలకు కూడా అదే దారి మార్గం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొం టున్నట్లు ఫిర్యాదులోపేర్కొన్నారు.ఆక్రమదారులు ప్రభుత్వస్థలమును వ్యాపార నిమిత్తం,వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటూ దారిమార్గాన్ని ఆక్రమించడంతో ఆ ప్రాంతవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జాయింట్ కలెక్టర్‌కు విన్నవించారు.

## సైదాపురంలో సైన్స్‌ఫేయిర్ ప్రదర్శన



**సైదాపురం,డిసెంబర్ 30,ప్రభాతవార్త** సైదాపురంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న 12 ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సైన్స్ పరంగా వివిధ రకాల పా ఠ్యాంశాలకు సంబంధించి తయారు చేసిన బొమ్మలతో అధికారులు, ఉపాధ్యాయులు సైన్స్‌ఫేయిర్ ప్రదర్శన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన వ స్తువులను ఆయన సందర్శించారు. ఎంఈఓ-1దయాకరరావు, ఎంఈ ఓ-2 సుప్రియ, ప్రధానోపాధ్యాయులు వాసుదేవరావు, సైన్స్ ఉపాధ్యా యురాలు పాల్గొన్నారు.

## బిజెపి అర్బన్ అధ్యక్షులుగా రామిశెట్టి కళ్యాణ్



**బుచ్చి డిసెంబర్ 30 ప్రభా తవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ అర్బన్ అ ధ్యక్షులుగా రామిశెట్టి కళ్యా ణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు ప్రకటించారు. ఎన్నికల అ నంతరం నూతన అధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతు పార్టీని క్షేత్రస్ధాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తా నని అన్నారు. అనంతరం దివంగత నేత రామిశెట్టి బాస్కర్‌రావు విగ్రహానికి పూలమాలలు వేశారు.బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్,కాసా శ్రీనివాసులు, చేవూరు వినయ్‌నారాయణ,మాచవరం శ్రీనివాసులు,బిజెపినాయకు లు,కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## బీవీనగర్ బీజేపీ మండల అధ్యక్షుడిగా గుంజి శ్రీనివాసులు



**నెల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** బీవీనగర్ మండల బీజేపీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా ఎలక్షన్ కమిటీ ఏఆర్ఓ వెంపులూరి భాస్కర్‌గౌడ్, మండల ఆర్ఓ మారుబోయిన శ్రీనివాసులు మండల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించి నక్కా సత్యనారాయణ, ఏటూరి ఏడుకొండలు, మామిడి వంశీలి మద్దతు తెలుపగా బూత్ అధ్యక్షులు అందరి ఆమోదంతో గుంజి శ్రీనివాసుల్ని ఏకగ్రీవంగా బీవీనగర్ మండలం 20,21,22,23,24 డివిజన్ల అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్యగౌడ్, సీనియర్ బీజేపీనాయకులు గెట్టిబోయిన పెద్దరోశయ్య,బి.శివలక్ష్మమ్మ, దేవిరెడ్డిహరిచంద్రరెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా వెంకటరమణ, బత్తుల మల్లిఖార్జున,భవన నిర్మాణ కార్మిక సంఘం కన్వీనర్ గడ్డమడుగు రమేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 30,ప్రభా తవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ముత్తుకూరు రోడ్డు, మినీ బైపాస్ రోడ్డు, ఆత్మకూరు బస్టాండు, రైల్వే స్టేషన్ రోడ్డు, రైల్వే అండర్ బ్రిడ్జి, బట్వాడి పాలెం తదితర ప్రాంతాలలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ కార్మికుల హాజరు తనిఖీచేశారు. చిల్డ్రన్స్‌పార్కు, పాత మున్సిపల్ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ప్రాంతాలలోడ్రైన్ కాలువల పూడికతీత, దోమల నివారణకు మందు పిచికారి అంశాలను డాక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

## మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు జరుగుతున్న మంలడ స్థాయి సైన్స్ ఫెయిర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి సైన్స్ ఫెయిర్ నందు పాల్గొన్న అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులను, ఉపాధ్యాయులను, ప్రధానో పాధ్యాయులను అభినందించారు. సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఉపాధ్యాయుల మార్గదర్శకంతో విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ సైన్స్ ఫేర్ నందు వ్యక్తిగత విభాగంలో జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారి పల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి ఎస్.రంగసాయి, సమూహ విభాగంలో కూడా జిల్లా ఉన్నత పాఠశాల గడ్డం వారిపల్లికి చెందిన జి.బాలచంద్ర, బి.చమన్ చౌదరి, ఉపాధ్యాయ భాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎస్‌కేజీ జువేరియా ప్రథమ బహుమతులు సాధించి జిల్లా స్థాయిలో జరుగు సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక కాబడ్డారని తెలియజేశారు. విద్యార్థులను జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేయడంలో పాల్గొన్న జూరీ కమిటీ సభ్యులు ఏఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్‌లకు మండల విద్యాశాఖాధికారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉద్యోగ మిత్రుల ప్రభుత్వం



**నెల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** కూటమి ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వ మని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్నమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్లను ఆనం రామనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ఉద్యోగ పక్షపాత ప్రభుత్వమని, ఉద్యోగులకు అన్ని విధాల అండగా ఉంటూ వారికి రావాల్సిన అన్ని బెనిఫిట్స్‌ను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకుంటుందని, ఉద్యోగుల సహకారం లేని ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా అపార అనుభవం, పరిపాలన దక్షత గల నేత శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉద్యోగులకు అంతా మంచి జరుగుతుందని ఆయన అన్నారు. ఉద్యోగు లందరూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నూతన సంవత్సరం అందరికి సకల శుభాలు అందించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రామనారాయణరెడ్డి ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ ఆవిష్కరణలో ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యలనుపరిష్కరించండి



**నెల్లూరు, డిసెంబర్ 30, ప్రభా తవార్త- వైద్యం** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీ సుధీర్‌కుమార్‌ని మంగళవారం నగరంలోని ఆ కా ర్యాలయంలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా కార్పొరేట్, ప్రైవేటు హాస్పిటల్స్ నందు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఏపీహంస( ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధా కర్‌రావు ఆయనతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలను ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా ఎంపానల్డ్ ఆసుపత్రులు లేదా నెట్వర్క్ హాస్పిటల్స్‌లో ఏఏ వ్యాధులకు సంబందిత హాస్పిటల్ నందు నగదు రహిత వైద్య సేవలు అందిస్తారనే విషయాన్ని తెలియజేసే డిస్‌ప్లే కార్డులు బోర్డులు ఉండే విధంగా చూడాలని, సర్జరీలు, ప్రొసీజర్స్ సంబంధించి కూడా హాస్పిటల్ యాజమాన్యాలతో మాట్లాడి ఉద్యోగులకు, వైద్యం, సర్జరీల్లో ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. అనంతరం కోవిడ్‌టైంలో ఆర్‌బీఎస్‌కే, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్‌గా మంచి అధికారిగా ప్రశంసలు అందుకుని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సుధీర్‌కుమార్‌ని అభినందించారు. డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ దివ్వెల ప్రసాద్, ఆర్తో విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ జిల్లాఅధికారి ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ వెంకట మురళి, టీమ్ లీడర్స్ దశరథ రామిరెడ్డి, మధు, కోటేశ్వరరావు, శ్రీను, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పోలీసింగ్‌తో జిల్లాలో నేరాల తగ్గుదల

### - పోలీస్ వార్షిక నేర నివేదిక విడుదల చేసిన ఎస్పీ కృష్ణ కాంత్



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** సమర్థవంతమైన పనితీరు, మెరుగైన పోలీసింగ్‌తో జిల్లాలో ఈ ఏడాది నేరాలు గణనీయంగా తగ్గాయని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ స్పష్టం చేశారు. స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో సోమ వారం జరిగిన కార్యక్రమంలో పోలీసు వార్షిక నేర నివేదికను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ అండ్ బాడ్ టచ్, సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్స్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు విద్యార్థులకు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించామని, తత్ఫలితంగా 2023తో పోలిస్తే ఈ ఏడాది మహిళలపై నేరాల్లో 13.5 తగ్గుదల కనిపించిందని తెలిపారు. దారి దోపిడీలు, హత్యాయత్నం, అత్యాచారాలు, దొంగతనాలు తదితర కేసుల్లోనూ గతేడాదితో పోలిస్తే మెరుగ్గా ఉందని తెలిపారు. ఏడాది నాలుగు విడతలుగా జరిగిన లోక్ అదాలత్‌లో 34065 కేసులను పరిష్కరించి రాష్ట్రంలోని జిల్లాకు ప్రథమ స్థానం తీసుకువచ్చామని వివరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో సామాన్య ప్రజలకు చేరువై వారి ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించామని పేర్కొన్నారు. మొబైల్ హంట్ సేవల ద్వారా సుమారు రూ.8 కోట్లు విలువచేసే 3 వేలకు పైగా మొబైల్‌లను బాధితులకు అందజేశామని తెలిపారు. అధిష్టంగా ఎన్ఫోర్స్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం ద్వారా 34,780 ట్రాఫిక్ ఉల్లంఘన కేసుల ద్వారా రూ.1.80 కోట్ల మేర చలనాల విధింపు, 6334 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లాలో పోలీసులు,వారి కుటుంబ సభ్యులకు కోసంకొన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా వరద నష్టాలను తగ్గించగలిగామని తెలిపారు. 2025లో సరికొత్త పోలీసింగ్ తో ప్రజలకు మరిన్ని మెరిగిన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**కొత్త ఏడాది ప్రశాంతంగా జరుపుకుందాం** నూతన సంవత్సరం వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుకుంటూ జిల్లా ఎస్పీ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 31వ తేదీ రాత్రి పోలీస్ శాఖ పలు ఆంక్షలు విధించడం జరిగిందని, ముఖ్యంగా మద్యం తాగి నగరంలో వాహనాల్లో తిరుగుతూ వేడుకలు జరుపుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ల సిబ్బంది మంగళవారం రాత్రి అంతా విధుల్లో ఉంటారని, శాంతిభద్రతలకు ఎక్కడ విఘాతం జరిగిన ఉపేక్షించమని తెలిపారు. ఎటువంటి ఈవెంట్లకు అనుమతులు ఇప్పటివరకు ఇవ్వలేదని, ముందస్తునుమతి లేకుండా ఎవరు ఎక్కడ కూడా పార్టీ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తే పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య, నగర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కనిపించే అన్ని పశువులను గోశాలకు తరలిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 30,ప్రభాతవార్త:** నెల్లూరు నగరప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, రోడ్లపై సంచరించే అన్ని పశువులను తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మధన్ మోహన్ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధనలక్ష్మీపురం, మద్రాస్ బస్టాండ్, పత్తే ఖాన్ పేట ప్రాంతాలలో రోడ్లపై సంచరిస్తున్న 4 పశువులను సోమవారం పట్టుకుని గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, పురపాలక పట్టణ శాఖ మాత్యులు డాక్టర్. పి నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజలఆదేశాల మేరకు నగరంలోని అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్ధరాత్రి పూట కూడా స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించి పశువుల సంచారంపై నిఘా ఉంచుతామని తెలిపారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.